


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,14 జూన్ 2025

8 పేజీలు


## అమ్మో..అనధికార లే-అవుట్‌లో విల్లాలు

# సెక్రటరీ సారూ.. తగ్గాలి మీరు !




నాన్-లేఅవుట్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాలు

### నిబంధనలకు పాతర... అక్రమాల జాతర

- సర్పవరంలో బరితెగించి ఘరానాగా రియల్ మోసం...!
- రూల్స్ కి విరుద్ధంగా గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాలకు పర్మిషన్లు
- సర్వే నెంబర్ 54/3ఎ, 54/5ఎ, 54/6ఎలలోని 40 సెంట్లలో అక్రమ లే-అవుట్-గ్రూప్ హౌసింగ్
- ల్యాండ్ కన్వర్షన్, నాలా పన్ను చెల్లించకపోయినా భవనాలకు ప్లాన్ ల జారీ
- 18 అడుగుల రోడ్లనే 30 అడుగుల రోడ్లుగా చూపించి సెక్రెటరీ విల్లాలకు అనుమతులు
- నాన్ లేఅవుట్ భూమిలో 18 అడుగుల రోడ్లు దానపట్టాతో పంచాయితీకి తీసుకుని అవినీతి ...!
- 10 స్థలాలుగా విడగొట్టి ఇష్టారీతిన ప్లాన్లు పంచాయితీలో పొందుతూ అక్రమాలు
- సర్పవరం పంచాయితీలో భారీగా అవినీతి
- అనధికార లే-అవుట్ 1436 చ.గజాల్లో బి.ఎ.నెం.326/2024, బి.ఎ.నెం.327/2024, బి.ఎ.నెం. 15/2025లుగా మూడు విల్లాల నిర్మాణానికి సెక్రటరీ దొడ్డిదారిలో ప్లాన్లు మంజూరు
- 18 అడుగుల రోడ్ల భూమిని దానపట్టాతో పంచాయితీకి తీసుకోవడం...
1432 చదరపు గజాల్లో కొన్ని ప్లాన్ల మంజూరు...
కొన్ని ప్లాన్లు లేకుండానే నిర్మాణాలు అంతా... మహా అవినీతే !
- ఒక్కొక్క విల్లా రూ.80 లక్షలకు అమాయక ప్రజలకు అమ్మకాలు!
- ఒక్కో నిర్మాణ అనుమతికి రూ.5 లక్షల యాభై వేలు పైనే వసూళ్ళు!!
- జిల్లా కలెక్టర్ షాన్మోహన్, కుడా వి.సి., జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలు విచారణ చేయించి ప్రజలు మోసపోకుండా చూడాలని వినతి










అక్రమార్కులపై సంచలన కథనాలు అందించే సూర్యలో ప్రచురితమైన కథనం



కుచించుకుపోతున్న ఏలేరు కాలువ స్థలం

జిల్లా కేంద్రం కాకినాడ నగర సమీపంలో మేజర్ పంచాయితీల జాబితాలో గల సర్పవరం గ్రామ పంచాయితీ పరిధిలో అనధికార లే-అవుట్లలో భవన నిర్మాణాలకు, గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాల అనుమతులపై పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్ ఏకంగా రేట్లు నిర్ణయించేశారట. అనధికార లే-అవుట్లకు గుత్తంగా ఒక రేటు, భవన నిర్మాణం, విల్లాలు, అదనపు ఫ్లోర్ల సంఖ్య ఆధారంగా సెక్రటరీ వసూళ్ళకు పాల్పడుతున్నారనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అక్రమార్జనలో జిల్లా పంచాయితీ కార్యాలయ సిబ్బంది సహకారం, కొందరు సెక్రటరీలకు పూర్తిగా ఉండటంతో బరితెగించి రెచ్చిపోతున్నట్లు తెలుస్తోంది. ఎంతటి అక్రమ పని అయినా కాసులు అందితే పూర్తి చేయడానికి సర్పవరం సెక్రటరీ వెనుకాడడం లేదన్నది నిజమైంది. రియల్ మాఫియాతో చేతులు కలిపి... ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా కాలరాస్తూ... తమకు తోచిన విధంగా... అందిన డబ్బును బట్టి అక్రమాలకు పాల్పడుతూ అంతా సక్రమంగా ఉన్నట్లు పక్కా ప్రణాళికతో దొడ్డి దారిలో నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం, నాన్ లే-అవుట్ స్థలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా విల్లాలు నిర్మించేస్తున్నా సెక్రటరీ కనీస చర్యలు తీసుకోకుండా విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం, లక్షల్లో లంచాలు దిగమింగి అక్రమార్కులకు సహకరించడం లాంటి ఘటనలతో అపఖ్యాతిని మూటగట్టుకుంటున్నారు. కాకినాడ రూరల్ సర్పవరం గ్రామ పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతిపై విశ్వసనీయ సమాచారం మేరకు ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

## విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

-అధికారులను ఆదేశించిన కలెక్టర్ మహేష్‌కుమార్



**ముమ్మిడివరం,మేజర్‌న్యూస్ :** విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులు ఆదేశించారు. బుధవారం స్థానిక

- తరువాయి 2లో..



## సైఫన్ నిర్మాణాలతో తీరనున్న రైతుల ముంపు నీటి సమస్య

- ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం మండలంలో మర్లపాలెం లొల్ల బ్యాంకు కెనాల్ వద్ద రూ. రెండుకోట్ల34 లక్షలతో నిర్మితమవుతున్న సైపర్ల వల్ల రైతుల ముంపు నీటి సమస్య తీరనుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయన శుక్రవారం సైఫన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులను

- తరువాయి 2లో..

## 16న రామచంద్రపురంలో జాబ్ మేళా

- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్




**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారంవారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 16 న ఉదయం 10గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్లో జాబ్‌మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈజాబ్‌మేళాలో మెడ్‌ప్లస్, మెట్రోకేమ్, టీమ్‌లీజ్ (డీమార్ట్, ఎస్‌బిఐ కార్డ్స్),క్వెస్ కార్ప్ (డిక్సన్, టైకి కాస్ట్ టెక్) కంపెనీలు హాజరుకానున్నారు. మెడ్ ప్లస్ సంస్థ నందు ఫార్మసీ ఎయిడ్ పోస్టులకు

- తరువాయి 2లో..


# అమ్మో...అనధికార లే-అవుట్‌లో విల్లాలు







నిబంధనలకు వ్యతిరేకంగా 1432 చ.గజాల్లో ఒక గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాకు సెక్రటరీ దొడ్డిదారిన ఇచ్చిన అనుమతులు



ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా 18 అడుగుల దారిమార్గాలను పంచాయితీకి దానంగా రిజిస్ట్రేషన్ చేయించి తీసుకున్న సెక్రటరీ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** నిబంధనలను పాతరేసి దొడ్డిదారిన అనుమతులిచ్చేసి దొరికిన కాడికి దండుకున్న ఘటన కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామపంచాయితీలోచోటు చేసుకుంది. కొన్ని రోజుల వ్యవధిలో పక్కా ప్లానింగ్‌తో నాన్ లే-అవుట్ లో 18 అడుగుల రోడ్లు నిబంధనలకు వ్యతిరేకంగా పంచాయితీకి దానపట్టదస్తావేజు నెంబర్ 5110/2024గా కట్టబెట్టి... దాని ముసుగులో 1436 చదరపు గజాలలో తొలుత బి.ఎ.నెం.326/2024, బి.ఎ.నెం.327/2024 గా గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాల నిర్మాణానికి అనుమతులను సెక్రటరీ శ్రీనివాస్ మంజూరు చేశాడు. ఆ తరువాత కొన్ని రోజులకు నాన్ లేఔట్ లోని 1432 చదరపు గజాల స్థలంలో బి.ఎ.నెం.15/2025 గా మరో నిర్మాణ అనుమతి మంజూరు చేశారు. అయితే బిల్డర్ మాత్రం పూర్తి స్థాయిలో నిబంధనలకు వ్యతిరేకంగా ఆ నాన్-లేఅవుట్ లోని 1436 చ.గజాల్లో ఏడు గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాల నిర్మాణం చేపట్టి 70 శాతం విల్లాల పనులు పూర్తిచేసి...ఒక్కో విల్లా రూ.80 లక్షలకు విక్రయిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడని చెబుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నాలుగు గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాలు అక్రమంగా చేపట్టడం పక్కాగా బరితెగింపే. నిబంధనల ప్రకారం అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సిన సెక్రటరీ శ్రీనివాస్ లంచాలు దిగమింగి విధినిర్వహణలోనిర్లక్ష్యం అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

**అక్రమాలు ఇలా..** సర్పవరం గ్రామ పంచాయితీ పరిధిలోని రాజ్యలక్ష్మీ కమ్యూనిటీ హాలు మరియు అంగన్వాడీ సెంటర్ దక్షిణం గోడకు ఆనుకొని సర్వే నెంబర్లు 54/3ఎ, 54/5ఎ, 54/6ఎ లలో 40 సెంట్ల వ్యవసాయ భూమిని ద.నెం.1750/1997 గా ఎం.వెంకట కొండలరావు రిజిస్ట్రేషన్ ద్వారా హక్కులు పొందారు. ఆయన వారసులకు మాయమాటలు చెప్పి ఓ అక్రమార్కుడైన బిల్డర్ ఘరానా మోసానికి కావుడా ఎల్.టి.పి.తో కలిసి బరితెగించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీరితో చేతులు కలిపి పంచాయితీ సెక్రటరీ లక్షల్లో లంచాలు దిగమింగి సహకరించడంతో 40 సెంట్ల నాన్ లే-అవుట్ లో నిబంధనలకు పాతరేస్తూ... 18 అడుగుల రోడ్డును సెక్రటరీ అనుమతితో పంచాయితీకి గత సంవత్సరం అక్టోబర్లో రిజిస్ట్రేషన్ చేసి దానంగా ఇచ్చి, మిగిలిన నాన్న లేఔట్ భూమి 1436 చ.గజాల్లో సొంత ప్రైవేటు నాన్-లేఅవుట్ మ్యాప్ గీయించి 10 స్థలాలుగా విడగొట్టి అందులో ఎనిమిది స్థలాల్లో ఏడు గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాలు నిబంధను పాతర వేస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టి అమాయక ప్రజలకు ఒక్కో విల్లా రూ.80 లక్షలకు అమ్ముతూ... దోపిడీ చేస్తోన్న ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా ల్యాండ్ కన్వర్షన్ సైతం చేయకుండా, 18అడుగులదారి మార్గంలోనే దొడ్డి దారిన పొందిన నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

**నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే...** స్థానిక పంచాయితీల్లో 350 చ.గజాల లోపున మాత్రమే నిర్మాణ అనుమతులు కనీసం 30 అడుగుల దారి మార్గంఉంటేసెక్రటరీమంజూరు చేయాలని జి.ఓ.ఎం.ఎస్.నెం.96, 119 ఉత్తర్వులు చెబుతున్నాయి. అదేవిధంగా ఆర్.ఓ.సి. నెం.9/2017 గోదావరి అర్బన్ డవలప్మెంట్ అథారిటీ ఉత్తర్వులు చెబుతున్నాయి. వీటికి విరుద్ధంగా సర్వే నెంబర్లు 54/3ఎ, 54/5ఎ, 54/6ఎ లలోని 40 సెంట్లు అనగా సుమారు 2000 చ.గజాల వ్యవసాయ భూమికి కనీసం నాలా చట్టం ప్రకారం ప్రభుత్వానికి పన్నులు కట్టి ల్యాండ్ కన్వర్షన్ సర్టిఫికెట్ తీసుకోకుండా అక్రమాలకు ఓ బిల్డర్ పాల్పడ్డాడు. 2000 చ.గజాల భూమిలో నిబంధనలకు పూర్తి విరుద్ధంగా దస్తావేజు నెం.5110/2024గా 504 చ.గ. స్థలాన్ని సెక్రటరీ ఆదేశాలతో పంచాయితీకి 18 అడుగుల దారి మార్గం ప్రైవేట్ నాన్-లేఅవుట్ ప్లాన్ లోని రోడ్ల ప్రకారం దానపట్టాగా పంచాయితీకి గత సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన దొడ్డిదారిన కట్టబెట్టారు. మిగిలిన 1436 చ.గ. వ్యవసాయ భూమిని నలుగురు వారసులు పాఠీఖత్తు ద్వారా సొంతం చేసుకున్నారు. నిబంధనల ప్రకారం లే-అవుట్ జరగని 1432 చ.గ. స్థలాల్లో సెక్రటరీ ప్లాన్లు మంజూరు చేసే అర్హత లేదు. కానీ లంచం సొమ్ముకు ఆశపడి దశలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం ప్రారంభించాడు. తొలుతగా నవంబర్ నెలలో బి.ఎ.నెం.326/2024, బి.ఎ.నెం.327/2024 గా రెండు నిర్మాణ అనుమతులు 1436 చ.గజాల్లో గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాల నిర్మాణానికి మంజూరు చేశారు. ఆ తరువాత ఈ సంవత్సరం జనవరిలో బి.ఎ.నెం.15/2025గా రెండు స్థలాల్లో ఒకే గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాకి నిర్మాణ అనుమతులు మంజూరు చేశారు. కేటుగాడైన బిల్డర్ సెక్రటరీ శ్రీనివాస్ మంచితనాన్ని అలుసుగా తీసుకుని ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే 1432 చ.గజాల్లో మరో నాలుగు గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాలు నిర్మాణాలు చేపట్టేశాడు. దొడ్డిదారిన తెచ్చిన అనుమతులతో మూడు, అనుమతులే లేకుండా నాలుగు విల్లాలు మొత్తం ఏడు గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాలు 1432 చ.గజాల్లో నిర్మాణాలు అక్రమంగా చకచకా జరిగిపోతున్నాయి. ఈ మొత్తం అక్రమాలకు సహకరించి, దొడ్డిదారిన నాన్-లేఅవుట్ అనుమతులు మంజూరు చేయడానికి కావుడా ఎల్ టి పి కృష్ణయ్య సర్పవరం సెక్రటరీకి లక్షలాది రూపాయలు లంచాలుగా అందించినట్లు విశ్వసనీయ సమాచారం. కావున జిల్లా కలెక్టర్ షాన్మోహన్, జాయింట్ కలెక్టర్, కుడా వైస్ ఛైర్మన్ రాహుల్ మీనా లు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, దొడ్డిదారి పొందిన ప్లాన్లను రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**విచారణ చేస్తాం...నిబంధనల ఉల్లంఘన నిజమైతే శిక్ష తప్పదు**
**జిల్లా పంచాయితీ అధికారి వరప్రసాద్**

సర్పవరం గ్రామ పంచాయితీ పరిధిలో నాన్ లేఅవుట్ లో ల్యాండ్ కన్వర్షన్, లేఅవుట్లు చేయకపోయినా నిబంధనలకు వ్యతిరేకంగా దొడ్డిదారిలో గ్రూప్ ఆఫ్ హౌసింగ్ విల్లాల అనుమతులు మంజూరుపై సూర్య బ్యూరో వివరణ కోరగా, దీనిపై ఫిర్యాదులు అందాయని, విచారణకై ఏవో తో పాటు డివిల్పివో అధికారికి ఆదేశాలు ఇచ్చామని, వారి విచారణలో అవినీతి తేలితే శిక్ష తప్పదని సూర్య బ్యూరోతో జిల్లా పంచాయితీ అధికారి వి.వరప్రసాద్ అన్నారు.

## వాడపల్లి వెంకన్న భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి- ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** జాతీయస్థాయిలో ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యాలు మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆయన శుక్రవారం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావుతో కలిసి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రసాద నిధులతో ఆలయ పరిసరాలను పర్యాటక కేంద్రంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్నదాన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు ఎటువంటిఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే పరిసరాల్లో ప్రభుత్వనిధులతో మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు, త్వరలో భక్తుల వసతి గదులు కూడా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జొన్నాడ బ్రిడ్జి నుండి వశిష్ట కుడి ఏటిగట్టును ఆలయానికి వచ్చే భక్తులకు వీలుగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.అనంతరంనాయి బ్రాహ్మణులకు జీతాలుపెంపుదలపత్రాలనువారికి అందజేశారు .అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో అహ్మదా బాద్ విమాన ప్రమాద మృతులకు సంతాపం తెలియజేశారు .ఈకార్యక్రమంలో కూటమినాయకులు తాసిల్దార్ రాజేశ్వరరావు, ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కూసంపూడి రామకృష్ణంరాజు, ముల్లపూడి భాస్కరరావు, పి.ఎస్.రాజు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు అన్నివసతులు కల్పించాలి

మొదటిపేజి తరువాయి

మండల పరిధిలోని టానే లంక గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బా లికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి ఇటీవల చేపట్టిన అభివృద్ధి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పర్యటనలో భాగంగా గురుకుల పాఠశాలను సందర్శించిన సమయం లో పలు పనులు చేప ట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించడం జరిగిందన్నారు. ఆ మేరకు చేపట్టిన పనుల తీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు పాఠశాల చుట్టూ తు ప్పలు జెసిబి సహాయంతో తొలగించే పనులు స్టీల్ లెటర్లతో నేమ్ బోర్డులు ఏర్పాటు కిచెన్లోని బియ్యం కూరగాయలు కడిగిన నీరు అక్కడి కక్కడే ఇంకి పోయేందుకు నిర్మించిన సంపులు పరిశీలించారు. కిచెను పాఠశాలలలో వా టి స్థానే కొత్త మోటార్లను ఏర్పాటు, అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన మూడు ఇన్వర్టర్లను 15 సీసీ కెమెరాల ను పరిశీలించారు లైట్లు ఫ్యాన్లు రిపేరు పనులను ఎలక్ట్రికల్ పంపింగ్ సెప్టిక్ ట్యాంక్ క్యాంపస్ పెయిం టింగ్, పెయింటింగ్ పై కొటేషన్లు రెండు ఆరో ప్లాంట్లో రిపేరు పనులను తరగతి గదులు మరు గుదొడ్లకు కొత్త తలుపులు దోమల మెస్సులు ఏర్పా టు పనులను ఆయన పరిశీలించారు. గురుకు లాలలో ప్రవేశించి విద్యాభ్యాసం చేసే బాలికలకు అన్ని వస తులు ఉండేలా ప్రిన్సిపల్ అధ్యాపకులు ఎప్పటి కప్పుడు పరివేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచా యతీరాజ్ ఏఈ రాంజీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గంగాభవాని తాసిల్దార్ సుబ్బలక్ష్మి రెవెన్యూ సిబ్బంది గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

## సైఫన్ నిర్మాణాలతో తీరనున్న రైతుల ముంపు నీటి సమస్య

మొదటిపేజి తరువాయి

కాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు రైతులకు ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లొల్ల ఒకసారి లాకుల నిర్మాణానికి రూ.77 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. దీనికి సంబంధించిన ఫైల్ ఆర్థిక శాఖ పరిశీలనలో ఉందని చెప్పారు. 36 కోట్లతో వెలిచేరి నుండి బొబ్బర్లంక వరకు రోడ్డు వెడల్పు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు తదితరులు ఉన్నారు.

## 16న రామచంద్రపురంలో జాబ్ మేళా

మొదటిపేజి తరువాయి

18 నుండి 35 సం.ల పురుష అభ్యర్థులకు, కస్టమర్ సర్వీస్ అసోసియేట్ మరియు ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు 18 నుండి 30 సం.ల పురుష అభ్యర్థులకు, వేర్‌హౌస్ అసిస్టెంట్ పోస్టులకు 18 నుండి 35 సం.ల అభ్యర్థులకు పైన తెలిపిన పోస్టులకు 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివినవారు అర్హులు. అలాగే ఫార్మసిస్ట్ పోస్టులకు 18 నుండి 40 సం.ల అభ్యర్థులకు డి/బి/ఎం ఫార్మసీ విత్ పీసీఐ లైసెన్స్ ఉన్నవారు అర్హులు.

కాకినాడ, రాజమండ్రి, విజయవాడకు ఎంపికైనవారికి వారి విద్యార్హతల ఆధారముగా రూ.12,000లు నుండి రూ.20,000లు వరకు మరియు ఇన్సెంటివ్స్ లభించును. వైజాగ్‌కు చెందిన మెట్రోకెమ్ సంస్థలో ప్రొడక్షన్, ఆర్ అండ్ డి, మెకానికల్ విభాగాలలో బిఎస్సి, ఎంఎస్సి కెమిస్ట్రీ, డిప్లొమా కెమికల్, ఐటీఐ ఫిట్టర్ చదివిన 22 నుండి 28 సం.ల పురుష అభ్యర్థులకు, రూ.15,500లు నుండి రూ.18,500లు జీతముతో ఎంపికలు నిర్వహించబడును. టీమ్ లీజ్ తరుపున డి-మార్ట్, ఎస్‌బిఐ కార్డ్స్ నందు టెన్త్, ఇంటర్, ఆపై చదివిన 18 నుండి 35 సం.ల అభ్యర్థులకు కాకినాడ, రాజమండ్రి, వైజాగ్ లో పని చేసే విధముగా క్యాషియర్ మరియు బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు రూ.11,000లు నుండి రూ.25,000లు వరకు జీతము చెల్లిస్తారు.

క్వెస్ కార్ప్ తరపున డిక్సన్, టైకి కాస్ట్ టెక్ నందు 10, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ , డిప్లొమా, బిటెక్ చదివిన 18 నుండి 30 సం.ల అభ్యర్థులకు ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ మరియు ఆపరేటర్‌గా తిరుపతి జిల్లాలో రేణిగుంట, మాంబట్టులో పనిచేసే విధముగా రూ.13,000లు నుండి రూ.17,000లు జీతముతో ఎంపికలు నిర్వహిస్తారు. రామచంద్రపురం కేవీఆర్ హాస్పిటల్ వెనుక గల ఉపాధి భవన్ నందు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడునని, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాకు మరిన్ని వివరములు కోసం 9515481671 నెంబర్ ను సంప్రదించగలరు.

# తల్లికి వందనం పథకం లబ్ధిదారుల ఎకౌంట్లలో నగదు జమ





**-కానూరు అగ్రహారంలో ఒకే కుటుంబంలో నలుగురు పిల్లలకు 60 వేల రూపాయలు జమ**
**-లబ్ధిదారుల లిస్టులలో తేడాలు ఏమైనా ఉంటే సరి చేసుకునే అవకాశం ఉంది**
**-పెరవలి ఎంపీడీవో పద్మజ**

**పెరవలి, మేజర్‌న్యూస్ :** తల్లికి వందనం పథకం 2025 లబ్ధిదారుల జాబితాలో తేడాలు ఏమైనా ఉంటే సరిచేసుకునే అవకాశం ఉందని లబ్ధిదారులు ఎవరు కంగారుపడినవసరం లేదని పెరవలి ఎంపీడీవో కోడూరి ఉమా రాజ్యలక్ష్మి పద్మజ ఒక ప్రకటనలో తెలియజేశారు. జూన్ 13వ తేదీ శుక్రవారం మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ పెరవలి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం లోను పాఠశాలలకు పిల్లలను పంపుతున్న తల్లుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని కానూరు అగ్రహారం గ్రామంలో మెండాల శివయ్య అనే వ్యక్తి భార్య మెండాల వరలక్ష్మి బ్యాంకు ఖాతాలో వారి నలుగురు పిల్లలకు గాను 60 వేల రూపాయలు జమ అయ్యాయని ఆమె అన్నారు. తల్లికి వందనం పథకంలో తమ పేరు లేకపోతే కంగారు పడనవసరం లేదని ఈ క్రింది చర్యలు తీసుకోవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా ఈ లబ్ధిదారులకు పలు సూచనలు ఇచ్చారు. ముందుగా అనర్హతకు కారణం తెలుసుకోవాలని మీరు ఎందుకుచేర్చబడలేదో తెలుసుకోవడానికి మీగ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదించండి అన్నారు. వారు మీకు కారణాన్ని తెలియజేయాలి అన్నారు. తల్లికి వందనం పథకానికి సంబంధించిన అర్హత ప్రమాణాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. వాటిని ఒకసారి సరిచూసుకోండి అన్నారు. సాధారణంగా అర్హత లేకపోవడానికి కొన్ని కారణాలు: కుటుంబ వార్షిక ఆదాయం నిర్దేశిత పరిమితిని మించడం. విద్యార్థికి 75% హాజరు లేకపోవడం. తల్లి పేరుపై బ్యాంకు ఖాతా లేకపోవడం లేదా ఎన్పిసిఐ లింక్ కాకపోవడం హౌస్‌హోల్డ్ డేటాబేస్‌లో తల్లి లేదా పిల్లల వివరాలు నమోదు కాకపోవడం. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి, ప్రజా ప్రతినిధి, ఆదాయపు పన్ను చెల్లించేవారు ఉండటం. మూడు ఎకరాలకు మించి మాగాణి భూమి లేదా పది ఎకరాలకు మించి మెట్ట భూమిఉండటం. కుటుంబంలో నాలుగు చక్రాల వాహనం (ట్రాక్టర్లు, ఆటోలు మినహా) ఉండటం. నెలవారీ కరెంట్ వినియోగం 300 యూనిట్లు దాటడం. 1000 చదరపు అడుగులకు మించి ప్రాపర్టీ ఉండటం. ఫిర్యాదు / గ్రీవెన్స్ పెట్టుకోండి : అర్హత ఉండి కూడాజాబితాలో మీ పేరు లేకపోతే, మీరు అభ్యంతరం లేద(గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు గ్రామ/వార్డు సచివాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించడానికి అవకాశం కల్పిస్తారు. ప్రభుత్వం జూన్ 20, 2025 వరకు ఫిర్యాదులను స్వీకరించి, జూన్ 30, 2025 న తుది జాబితాను విడుదల చేస్తుందని ప్రకటించింది. కాబట్టి, మీకు అవకాశం ఉంది. మీరు మీ దరఖాస్తును మళ్లీ సమర్పించవలసి రావచ్చు, లేదా మీ అర్హతను రుజువు చేసే అదనపు పత్రాలను సమర్పించవలసి రావచ్చు. అవసరమైన పత్రాలు సరిచూసుకోండి : మీరు దరఖాస్తు చేసినప్పుడు సమర్పించిన పత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి తనిఖీ చేసుకోండి తల్లి మరియు పిల్లల ఆధార్ కార్డులు. తల్లి పేరు మీద ఉన్న బ్యాంకు ఖాతా, అది ఆధార్ మరియు ఎన్పిసిఐతో లింక్ అయి ఉండాలి (ఇది చాలా ముఖ్యం). కుటుంబ ఆదాయ ధృవపత్రం. విద్యార్థి యొక్క హాజరు శాతం వివరాలు. రేషన్ కార్డు. బర్త్ సర్టిఫికెట్ (పిల్లలది). హౌస్‌హోల్డ్ డేటాబేస్ మరియు ఈ కేవైసీ తల్లులు మరియు వారి పిల్లల వివరాలు హౌస్‌హోల్డ్ డేటాబేస్‌లో నమోదు అయి ఉండాలి. తల్లి యొక్క ఈకేవైసీ తప్పనిసరిగా పూర్తి చేసి ఉండాలి. ఇది పూర్తి చేయకపోతే పథకం లబ్ధి చేకూరదు. ఇది మీ దగ్గరలోని గ్రామ/వార్డు సచివాలయంలో లేదా మీసేవ కేంద్రంలో చేసుకోవచ్చు అన్నారు అర్హత ఉండి అనర్హత జాబితాలో పేర్లు ఉన్న వారికి గ్రీవెన్స్ పెట్టుకోవడానికి అవకాశం కాబట్టి ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అవసరమైతే, తమ పిల్లలు చదువుకుంటున్న పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించవచ్చు అన్నారు.

## బదిలిపై వెళుతున్న డిఎల్‌డిఓ ప్రసాదరావుకు ఘనసన్మానం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డిఎల్‌డిఓగా విధులు నిర్వహించి, సామర్లకోట ఇటిసి శిక్షణా కేంద్రానికి ప్రిన్సిపల్‌గా బదిలిపై వెళుతున్న డిఎల్‌డిఓ కె.ఎన్.వి.ప్రసాదరావును శుక్రవారం పెద్దాపురం డిఎల్‌డిఓ కార్యాలయంలో ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో ఘనసన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం డిఎల్‌డిఓ ప్రసాదరావు రాష్ట్రవ్యాప్తంగా కృషి చేశారని పేర్కొన్నారు. నూతనంగా విధులలో చేరిన డిఎల్‌డిఓ ఎం.శ్యామల, కాకినాడ డిఎల్‌డిఓలు మాట్లాడుతూ ప్రసాదరావు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తారని తెలిపారు. దీనిలో భాగంగా ఎంపిడిఓ డి.శ్రీలలిత, కాకినాడ జిల్లాలోని పలువురు ఎంపిడిఓలు విదుల నిర్వహణ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో లో ప్రసాదరావు చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిడిఓలు, డిప్యూటి ఎంపిడిఓ త్సలికి దొరబాబు, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణమూర్తి, ఫణికుమార్, బివివి.రమణ, ఈశ్వరరావు, భార్గవ్, భారతి, డిఎల్‌డిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యూ నుంచి ఐక్యూ జెడ్10 లైట్ జూన్ 18న ఆవిష్కరణ

**కాకినాడ, మేజర్ న్యూస్ :** అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ, జూన్ 18న ఐక్యూ జడ్10 లైట్ 5జి ని ప్రారంభించనుంది. చురుకైన జీవనశైలి ఉన్న విద్యార్థులు మరియు వినియోగదారుల కోసం నిర్మించబడిన ఐక్యూ జడ్10 లైట్ రోజువారీ అవసరాలను నిర్వహించడానికి రూపొందించబడింది. ఇది తరగతులకు హాజరుకావడం, కనెక్ట్ అయి ఉండటం, వీడియోలను ప్రసారం చేయడం, రీల్స్ ద్వారా స్క్రోల్ చేయడం, ప్రయాణంలో గేమింగ్ చేయడం లేదా బహుళ యాప్‌లతో మల్టీ టాస్కింగ్ వంటివి. నమ్మదగిన రోజంతా బ్యాటరీ జీవితం మరియు మృదువైన 5జి కనెక్టివిటీతో, ఇది మీ రోజువారీ హడావిడి మరియు వినోద కోరికలకు అనుగుణంగా ఉంటుంది.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:**కోనసీమతిరుమలవాడపల్లి వెంకటేశ్వం స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం అమలాపురంకు చెందిన వరద శరన్ కుమార్, సూర్య నాగ వెంకట అమృత దంపతులు రూ.1,01,116లు; కాకినాడ రూరల్, కరపకు చెందిన గొర్రెల సాయి వెంకట వంశీ రూ.50,116లు; విజయవాడకు చెందిన పచ్చిపులుసు రామకృష్ణ, లీలా నిర్మలా కుమారి దంపతులు రూ.51,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామి వారి దర్శనం చేయించి, స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ఆత్మహత్యాయత్నం

**- సీఐ విద్యాసాగర్ సమయస్ఫూర్తితో దక్కిన మహిళ ప్రాణాలు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన పలివెల శైలజ (30) జొన్నాడ బ్రిడ్జిపై నుంచి గోదావరిలో దూకేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో అటుగా వెళ్లుతున్న రావులాపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ తన సిబ్బందితో కలిసి తక్షణమే స్పందించి ఆమెను కాపాడారు. అనంతరం ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి, బంధువులకు అప్పగించారు. ఒక జీవితం కాపాడిన పోలీసుల చర్య ప్రశంసనీయం అంటూ పలువురు కొనియాడారు.

## విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి :జడ్పిటిసి జ్యోతి



**-ప్రభుత్వం విద్యకు పెద్దపేట విద్య తోనే సర్వతో ముఖాభివృద్ధి**
**-టిడిపి నాయకులు తాతారావు, సర్పంచ్ మురళి , వైసిపి కన్వీనర్ రామకృష్ణ**

**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని స్థానిక జడ్పిటిసి బడుగుల జ్యోతి అన్నారు. శుక్రవారం జడ్డంగి జిల్లా పరిషత్ హై స్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా టెస్ట్ బుక్కులు, బ్యాగులు, టైలు, బెల్టులు తదితరవి విద్యార్థులకు పంపిణీ కార్యక్రమానికి జడ్పిటిసి జ్యోతి, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, వైసిపిమండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణముఖ్యఅతిథిగా హాజరై టెస్ట్ బుక్కులు, బ్యాగులు, టైలు, బెల్ట్ లు తదితరవి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి జ్యోతి, గణజాల తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యను అభివృద్ధి చేయుటకు వివిధ రకాలైన పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంవిద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా విద్యార్థులకు సంబంధించిన సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఎప్పటికప్పుడు చదువుకోవాలని అర్థం కాని ఎడల మళ్లీ చెప్పమని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు ముఖ్య అతిథిలుగా హాజరైన నాయకులు , ప్రజా ప్రతినిధులుతెలిపారు. స్థానిక హెచ్ఎం దైవ కృప వర ప్రసన్న కుమారి,పాఠశాలచైర్మన్ అడపా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు వాసం శెట్టి గంగాధర్ ,సింగిరెడ్డి రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యం





**అమలాపురం,మేజర్‌న్యూస్** : స్వర్ణాంధ్ర 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేలా యువత, మహిళలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి 15వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పురోగతి, క్లస్టర్ల అభివృద్ధి, బిజినెస్ ప్రోత్సాహకాలు, ఈజీ ఆఫ్ డూయింగ్ , పీఎం విశ్వకర్మ యోజన, నూతన ప్రతిపాదనలు, భూముల లభ్యత, 14వ సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రతిపాదనలకు అనుమతులను, రాయితీలను సింగిల్ విండో పద్ధతిలో 209 ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చామన్నారు. పీఎం విశ్వకర్మ ద్వారా 4500 మందికి శిక్షణ ఇవ్వడంతోపాటు 687 మందికి యూనిట్లు బ్యాంకర్ల సహకారంతో గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. కమిటీ ఆమోదంతో 21 క్లైములకు సంబంధించిన 17 యూనిట్లకు కోటి 78 లక్షల 47 వేల 415 రూపాయలు చేశామన్నారు. పరిశ్రమలకు సంబంధించి మనమిత్ర యాప్‌లో 13 సర్వీసులు ఉన్నాయని, ఇస్ ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాప్‌ను జిల్లాలో 1038 మంది వినియోగించుకుంటున్నారన్నారు. సముద్రపు నాచు పైలెట్ ప్రాజెక్టుకై నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ సహకారం కోరడం జరిగిందని, నాబార్డ్‌కు ఫండింగ్ ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కొరకు ఎస్టి ఎస్సి లబ్ధిదారులను కేటగిరీలు వారిగా విభజించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీలకు మూడు కిలోవాట్ల వరకు సోలార్ ప్యానల్ యూనిట్లు ఉచితంగా ఏర్పాటు చేయాలన్నారు. కోకో పర్మింటేషన్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన సమగ్ర నివేదిక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన తిలకించారు. ఏడాదికి 370 మెట్రిక్ టన్నులు కోకో ప్రాసెసింగ్ చేసే యూనిట్ మిషనరీ ఏర్పాటుకు జిల్లాలో సొసైటీని రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో ఏర్పాటు చేసి నాబార్డ్ సహకారంతో యూనిట్ నెలకొల్పేందుకు చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. ఈ యొక్క ప్రతిపాదనల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలకు డిపిఆర్‌ను నివేదించాలని ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు విషయంలో స్థూల విలువ జోడింపు పెంపు ఆధారంగా సమన్వయ శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలియచేశారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి సాధిం చడంలో ఆశావహ దృక్పథం కలిగిన ప్రతిపాదనలు రూపకల్పన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశ్రమల అనుమతులు విషయంలో యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనుమతుల విషయంలో ఖచ్చితమైన మార్గదర్శకాలు అనుసరించి, సరళీకృత విధానాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి పనులను ఏపిఐఐసి ద్వారా చేపట్టడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా యూనిట్స్ కార్యకలాపాలు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ప్రతిపాదన సఫలీకృతం అయ్యే విధంగా సూచనలతో ఆయా పరిశ్రమల ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. విజన్‌ఏ 2047కు అనుగుణంగా లక్ష్యం సాధించే దిశగా పురోగతి సాధించాల్సి ఉంటుందన్నారు. ఇదే సమయంలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, క్లస్టర్ ఏరియాల అభివృద్ధి సామర్థ్య పెంపుపై దృష్టి పెట్టాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయితీల క్రింద ఉత్పాదక సేవారంగాలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ.కే.పీ.ప్రసాద్, ఏపీఐఐసి జోనల్ అధికారి రమణా రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ప్రకారం అక్రమ కట్టడాలు కూల్చాల్సిందే





**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : ఏజెన్సీ ప్రాంతాల్లో యాభై అడుగులు నిబంధనలు ప్రకారం అక్రమ కట్టడాలు కూల్చవలసిందేనని, మినహాయింపులిస్తే ఒప్పుకునేదేలేదని ఆదివాసీ సంఘాల కూటమి నాయకులు శుక్రవారం పేర్కొన్నారు. సుప్రీం కోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అలాగే ప్రభుత్వ ఆదేశాలు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో రహదారులకు ఇరు వైపులా ఉన్న అక్రమ కట్టడాలు తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో రంపచోడవరం డివిజన్ లో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ నత్తనడకగా జరుగుతున్నాయని, కొన్ని డివిజన్లలో ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఆయా మండలాల్లోను అక్రమ కట్టడాల తొలగింపు వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని యాభై అడుగుల మేర తొలగించకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాల తొలగింపు జరుగుతున్నాయని ఇలాంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని పేర్కొన్నారు. యాభై అడుగుల మేర ఉన్న ప్రతి అక్రమ కట్టడం నిబంధనలుప్రకారంకచ్చితంగా కూల్చివేయవల సిందే అని 'ఆదివాసీ సంఘాల కూటమి'(ఏఎస్ కె ) నాయకులు, ఆదివాసీ చైతన్య వేదిక అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి ఇప్పుడిప్పుడే మోక్షం లభిస్తుందని అనుకునే లోపే ఆదివాసీ ప్రజాప్రతినిధులు నాన్ ట్రైబుల్స్ కి మద్దతుగా నిలుస్తూ ఏజెన్సీ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, అక్రమ కట్టడాల కూల్చివేతలో కొంత మేర మినహాయింపు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పై ఒత్తిడి చేస్తున్నారని అయితే కలెక్టర్ గారికి చట్టాలు సక్రమంగా అమలు చేసి వాటిని సంరక్షించే బాధ్యత ఉందని అలాంటి బాధ్యత గల జిల్లా స్థాయి అధికారి కేవలం చట్టాలపై హక్కులపై కనీస అవగాహన లేని ప్రజా ప్రతినిధుల ఒత్తిడిలకు లొంగిపోయి తమ నిజాయితీగల అధికారానికి అవమానం కళంకం కలిగించుకోవద్దని చట్టాలను పకడ్బందీగా అమలుచేసి ఆదివాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలన్నారు. ఒత్తిడిలకు లొంగిపోయి కొలతల్లో మినహాయింపులు ఇస్తే ఒప్పుకునేది లేదని అవసరమైతే చట్టాల పరిరక్షణ కోసం వాటి అమలు కోసం ధర్నాలు, ర్యాలీలు, బందులు ముట్టడి కార్యక్రమం చేస్తామన్నారు. ఒత్తిడి లకు లొంగి డబ్బులకు అమ్ముడుపోయి చట్టాలను నిర్వీర్యం చేస్తే ఆదివాసుల గుండెల్లో స్థిరస్థాయిగా అవినీతి అధికారులుగా గుర్తుండిపోతారని వారి గౌరవాన్ని కోల్పోతారన్నారు.

## నల్లాకులవారిపాలెంలో మన అంగన్వాడీ పిలుస్తోంది ర్యాలీ




**పెరవలి, మేజర్ న్యూస్** : నల్లాకుల వారి పాలెం గ్రామంలో జూన్ 13వ తేదీ శుక్రవారం పెరవలి సిడిపిఓ ఆశా రోహిణి ఆదేశాలతో స్థానిక అంగన్వాడి ల ఆధ్వర్యంలో మన అంగన్వాడీ పిలుస్తోంది అని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని అంగన్వాడి విజయలక్ష్మి మేజర్ న్యూస్ కు తెలియజేశారు. కొత్తపల్లి నల్లాకులవారిపాలెం గ్రామాలలో అంగన్వాడీ లో చేర్చడానికి అర్హులైన పిల్లల తల్లితండ్రులను కలిసి తమ పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించమని అడిగాము అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర ట్రైల్ మాక్ డ్రిల్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆ ధ్ ్వ ర్ ్య ం లో యోగాంధ్రా ట్రైల్ మాక్ డ్రిల్ కార్యక్రమం చేపట్టడం జరిగినదని, జూన్ 14 న పూర్తి స్థాయిలో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ / నోడల్ అధికారి ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రైల్ యోగా సాధన మాక్ డ్రిల్‌కు 1500 మందికి పైగా వైద్య ఆరోగ్య సిబ్బంది హాజరై విశేషం అని, జూన్ 14 , జూన్ 21 తేదీల్లో నిర్వహించే కార్యక్రమం లో మరింత మంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి మార్గదర్శకతలో వివిధ ప్రభుత్వ శాఖల, వివిధ రంగాల వారితో యోగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నట్లు జేసీ తెలిపారు. వైద్యులు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు, అర్బన్ వైద్య ఆరోగ్య సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పిలు, డిఎం & హెచ్‌వో కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున ఈ సాధన కార్యక్రమం లో స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రేపటి కార్యక్రమానికి ఎక్కువమంది పాల్గొని మరింత విజయవంతం చేయాలని కోరారు. జూన్ 14 రెండవ శనివారం ఉదయం 6 గంటలకు ఏకేసీ కాలేజ్, హ్యాపీ స్ట్రీట్ యోగాంధ్ర మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కాకినాడ డిపో ఉద్యోగుల యోగా



**కాకినాడ, మేజర్ న్యూస్** : జూన్-21 అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా కాకినాడ బస్టాండ్లో యోగా కార్యక్రమం జరిగినది. యోగా శిక్షకుడు హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు, డిపో మేనేజర్ ఎం.యు.వి.మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ టి.బాలకృష్ణ, డిపిటిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ మాలిమ్ భాష, స్టేషన్ మేనేజర్ వి.ధర్మారావు, వీఆర్వో సిహెచ్.వెంకట్ రాజు మరియు అధిక సంఖ్యలో సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మరలా ప్రారంభమైన ఆక్రమణలు తొలగింపు





**- రోడ్డున పడుతున్న వ్యాపారులు**

**- విద్యుత్ సరఫరా నిలుపుదలతో ఇబ్బందులు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : రంపచోడవరంలో మెయిన్ రోడ్, కాంప్లెక్స్ రోడ్‌లో ఆక్రమణలుతొలగింపు కార్యక్రమం మరలా కొనసాగుతోంది. మరోవైపుభవనాలుమిషన్లతో కొట్టడం ఆపకపోవడంతో వ్యాపారులు వారి ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు తామే ఆక్రమణలు తొలగించుకుంటామని అధికారులను వేడుకుంటున్నారు. ఆక్రమణలు తొలగింపుతో వ్యాపారులు సామాన్లు సర్దుకోవడం, చిందరవందరగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఆక్రమణ స్థలాల్లో వ్యాపారులకు చెందిన విద్యుత్ సర్వీస్ మీటర్లు తొలగించడంతో చీకట్లో వ్యాపారులు కాలం గడపాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. అయితే ఆక్రమణలు తొలగించిన తర్వాత విద్యుత్ మీటర్లు తిరిగి వినియోగదారులకు ఇచ్చేస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. కాగా ఆక్రమణలు తొలగింపులో భాగంగా దుకాణదారుల షట్టర్లు తొలగించడానికి, ఇతర పనులు చేయడానికి పనివారు ఎక్కువ డిమాండ్ చేయడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఆక్రమణలు తొలగింపులో సమానంగా అన్నిచోట్ల తీయడం లేదని మరి కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అయితే ఆక్రమణలు తొలగింపులో ఎటువంటి మినహాయింపులు ఉండవని, అందరివి సమానంగా తొలగించడం జరుగుతుందని, ఈ విషయంలో వ్యాపారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఏజెన్సీ గిరిజన మండలాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగలేదని ఇటీవల జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. రంపచోడవరంలో ప్రధాన రహదారి, కాంప్లెక్సు రహదారిలో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం నిలిపివేసినట్టు వదంతులు వ్యాపించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు. ప్రజలు, వ్యాపారులు ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలిగించుకుంటామని చెప్పడంతో కొంత సడలింపు మాత్రమే ఇవ్వడం జరిగిందని అధికారులు అంటున్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలకు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం తొలగించిన తర్వాత, మరలా కొలతలు వేసి, ఆక్రమణలు ఇంకా ఉన్నట్టు తెలితే, వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఆక్రమణ స్థలాల్లో ఉన్న ప్రభుత్వ కట్టడాలను నిబంధనలు ప్రకారం తొలగించడానికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ మేరకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు మేరకు 8 వారాల్లో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఏఎస్ఆర్ జిల్లా పరిధిలోని అన్ని గిరిజన మండలాల్లో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం దశలవారీగా కొనసాగుతుందన్నారు. ఆక్రమణలు తొలగింపు ప్రాంతాల్లో నిర్వాసితులైన గిరిజనులకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. దాదాపు 10 రోజులు విరామం తర్వాత మరలా రోడ్ పక్క ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం కొనసాగుతుంది. శుక్రవారం మధ్యాహ్నం జేసిబి మిషన్‌తో రంపచోడవరం మెయిన్ రోడ్డులో ఆక్రమణలు తొలగింపు పనులు చేపట్టారు. మరో రెండు మూడు రోజులు ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు.



## డిఎల్డిఓగా వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరణ

**అమలాపురం,మేజర్‌న్యూస్** : అమలాపురం డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి జె.వేణుగోపాల్ శుక్రవారం డిఎల్డిఓగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి  మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావం, జవాబుదారితనంతో వ్యవహరిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా డివిజన్ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని డిఎల్‌డిఓ వేణుగోపాల్‌కు సూచించారు.

# బదిలీపై వెళ్లిన పెరవలి తాసిల్దార్ డి.అచ్యుతకుమారి

**-కోనేరు రంగారావు కమిటీ అధికారిగా కొవ్వూరు బదిలీ**

**-అవినీతి మచ్చ లేకుండా చక్కటి సేవలు అందించిన తహసిల్దార్ బదిలీపై విస్మయం**

**-నూతన తహసిల్దార్‌గా కే.నిరంజన్ పదవి బాధ్యతలు స్వీకరణ**





**పెరవలి, మేజర్ న్యూస్** : మండల తాసిల్దార్‌గా పనిచేస్తున్న డి అచ్చుతకుమారి కొవ్వూరు ఆర్డీవో ఆఫీస్ నందు గల కోనేరు రంగారావు కమిటీ అధికారిగా బదిలీపై వెళ్లారు. పెరవలి మండల తహసిల్దారిగా పనిచేసింది కొద్ది కాలమే అయినప్పటికీ నిస్వార్ధంగా అవినీతి రహితంగా పనిచేస్తూ తన కింద పని చేసే సిబ్బందిని కార్యాలయానికి వివిధ పనులపై వచ్చేవారిని నవ్వుతూ పలకరిస్తూ పని చేసిన పెరవలి తహసీల్దార్  డి.అచ్యుత కుమారి  జూన్ 13 వ తేదీ శుక్రవారం  కొవ్వూరు ఆర్డిఓ ఆఫీస్ నందు కోనేరు రంగారావు కమిటీ అధికారిగా డిప్యూటేషన్ పై బదిలీ అయి కొవ్వూరులో విధులలో జాయిన్ అయ్యారు. సున్నిత మనస్తత్వం కలిగి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన తాసిల్దార్ డి అచ్యుతకుమారి పెరవలి మండలంలో గల కొద్దిమంది రాజకీయనాయకుల స్వార్థ రాజకీయాలకు బలయ్యారని స్థానికులు వాపోతున్నారు. బదిలీపై వెళ్లిన తాసిల్దార్ డి అచ్చుకుమారి స్థానంలో కొవ్వూరు ఆర్డీవో ఆఫీస్ లో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేయుచున్న కే నిరంజన్ పూర్తిస్థాయి అదనపు చార్జి తో పెరవలి తాసిల్దార్ గా జూన్ 13వ తేదీ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్లిన తాసిల్దార్ డి అచ్యుతకుమారికి కార్యాలయ సిబ్బంది పెరవలి మండల వీఆర్వోలు, వీఆర్ఏలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తాసిల్దార్ డి అచ్యుతకుమారి తీవ్ర భావోద్వేగానికి గురై కంటి తడి పెట్టుకోవడం పలువురిని కలిచివేసింది. ఈరోజు పెరవలి తాసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కి నిరంజన్ కు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ,  ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్,  సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

**- సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సహ సంయోజకులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : ధర్మాన్ని అనుసరించండి, అలాగే ధర్మాన్ని అనుసరించి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలని, సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సహ సంయోజకులు ముద్దు సాయిరామ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దాపురం పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ధార్మిక సంస్థలన్ని ఏకం కావాలని, ధర్మాన్ని అనుసరించి, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలన్నారు. విదేశీ సాంస్కృతి పట్ల అప్రమత్తంగా ఉంటూ దేశం కోసం, ధర్మం కోసం ప్రతీఒక్కరూ పనిచేయాలని, ముద్దు సాయిరామ్ పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్ కంబాల నారాయణరావు, జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, పెద్దాపురం ఖండ ధర్మ ప్రచారక్ తంగెళ్ళ రాంబాబు, సామర్లకోట మండల ప్రచారక్ కట్టా బంగార్రాజు, పట్టణ ప్రముఖులు వరప్రసాద్, గోపాలరావు, నరసింహమూర్తి, శ్రీనివాస్, కామరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

**- ఇరిగేషన్ ఎస్ఈ వెంకటస్వామి**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టినట్లు ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటస్వామి చెప్పారు. అయిన శుక్రవారం సాయంత్రం లొల్లలాకును పరిశీలించారు. ముక్తేశ్వరం కాలువలో చేపట్టిన సైఫన్ నిర్మాణ పనులు పూర్తయినందున ఆదివారం నుంచి కాలువకు నీరు విడుదల చేయనున్నట్లు చెప్పారు. లొల్లలాకులు పునర్నిర్మాణానికి రూ.77 కోట్లతో ప్రతిపాదన రూపొందించి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ నాగేంద్ర కుమార్, ఏఈ లు రాధాకృష్ణ, వెన్న సాయి మాధవ, ప్రసన్న, లాక్ సూపర్నెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



-యోగాంధ్ర ప్రోగ్రాంలో వీసీ ప్రసన్నశ్రీ

**రాజానగరం, మేజర్ న్యూస్** : యోగాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ, శ్రీ రాపర్తి రామా ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ సంయుక్తంగా కానవరంలో పౌష్టికాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూజి పటాలియా బియ్యంతో అన్నం, కొర్రల పాయసం, అరికెల పులిహోర, పులగం, గుత్తి వంకాయ కూర, మునగాకు కొబ్బరికాయ కూర, సామల పెరుగన్నం మరియు వివిధ రకాల పండ్లుతో చక్కని సాత్వికాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ హాజరై పౌష్టికాహార వంటలను పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా సాత్విక్ ఆహార్ కార్యక్రమాన్ని ఎంతో చక్కగా కానవరంలోని రాపర్తి రామాయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కేంద్రంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల శాకాహారంలోని పౌష్టిక వంటలను తయారు చేసి వాటి ప్రయోజనాలను తెలియజేశారని చెప్పారు. అందరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని అలాగే మంచి ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. పౌష్టిక ఆహారంతోని సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలియజేశారు. నేటి ఆధునిక కాలంలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయని అందుకే ఎక్కువమంది అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. పూర్వకాలం ఎంతో బలమైన ఆహారాన్ని తీసుకొని ఎటువంటి మందులు వేసుకోకుండా ఎంతో ఆరోగ్యంగా జీవించేవారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకుంటూ యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. మనం తీసుకునే ఆహారంలో పిండిపదార్థాలు, కొవ్వుపదార్థాలు, పీచుపదార్థము, విటమిన్లు, ఖనిజలవణాలు, నీరు అవసరమైనంత వరకు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉంటే ఆసుపత్రులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రజలందరూ చక్కని ఆహారపు అలవాట్లు కలిగి ప్రతిరోజు యోగ సాధన చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయం తరఫున కానవరం ఆశ్రమంలో చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. తొలిసారిగా ఆశ్రమానికి విచ్చేసిన విసి ప్రసన్నశ్రీ ని ఆశ్రమ నిర్వాహకులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో మీసాల స్వామి మహాన్నదానం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : ఏలేరు నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి అనుబంధ ఆలయం అయిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో గత వారం రోజుల నుండి కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వీనుల విందుగా నిర్వహించారు. మీసాల స్వామివారి కళ్యాణానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారి కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం రాత్రి పుష్ప యాగంతో ఈ మహోత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా అన్నవరం స్వామి వారి ఆలయ ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో స్వామివారు కలలోకి వచ్చి కళ్యాణానికి విందు భోజనాలు ఏర్పాటు చేస్తారు, మరి నా కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టండి అని చెప్పడంతో ఇదే విషయాన్ని అన్నవరం దేవస్థానం అధికారులకు తెలియజేయడంతో వారు ఏలేశ్వరం సత్యదేవుని ఆలయంలో కళ్యాణం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారని తెలిపారు. దీంతో ఆహార పదార్థాలు అన్నవరం దేవస్థానం వారి వద్ద నుండి ప్రతి సంవత్సరం ఏలేశ్వరం దేవాలయం తీసుకువచ్చి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆలయ చైర్మన్ ఐ.వి రోహిత్, ఈవో ఈ సుబ్బారావు ఆదేశాలతో ఏలేశ్వరం దేవాలయం కళ్యాణ ఉత్సవాలతో పాటు సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్నవరం దేవస్థానం ఆలయ ఇన్స్పెక్టర్ గణపతి, కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు పొన్నూరు సత్యనారాయణ,పొన్నూరు బుజ్జి, ఏలేశ్వరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,విశ్వహిందూ పరిషత్ మహిళా సభ్యులు భక్తులకు పెద్ద ఎత్తున పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

# ఏజెన్సీలో వైద్యం, మంచినీటి సౌకర్యాలు అందించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు వైద్యం, మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం లో సిపిఐ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ పొట్టిక సత్యనారాయణ హాజరైయ్యారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం, మౌలిక సదుపాయాలు పూర్తిగా కరువయ్యాయని, గత పది రోజుల క్రితం రాజవొమ్మంగి మండలంలోని రెండు శిశు మరణాలు జరిగాయని, వైద్యాధికారులకు గాని, ఐటీడీఏ అధికారులకు గాని చీమకుట్టినట్టైనా లేదని ఆయన ధ్వజమెత్తారు. 104 పేరుతో పెద్ద అవినీతి దోపిడీ జరుగుతుందని, అందులో వైద్యాధికారుల పాత్ర ఉందన్నారు. అడిషనల్ డిహెచ్ఎంవో గా పని చేస్తున్న అధికారి పీహెచ్సీల పర్యవేక్షణలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. పిహెచ్సి ల్లో పూర్తిస్థాయిలో వైద్యాధికారులు పనిచేయడం లేదని, అడిషనల్ డిఎంహెచ్ఓ పర్యవేక్షణ లేక డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదన్నారు. అందువలన వైద్యం పూర్తిగా అందడం లేదని విమర్శించారు. తక్షణమే అడిషనల్ డిఎంహెచ్ఓ ను బదిలీ చేసి సమర్థవంతమైన అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. రాజవొమ్మంగి మండలంలో జరిగిన శిశు మరణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించాలని కోరారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో మంచినీటి సదుపాయం లేక నేటికీ చలమనీళ్లు తాగుతున్నారని, దానివల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులకు గురై మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. తక్షణమే పూర్తిస్థాయిలో మంచినీటి సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ పార్టీ కార్యదర్శి జుత్తుక కుమార్, కమిటీ సభ్యులు దుర్గ వీరన్న, గంగరాజు, దినేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

## కానూరులో అంగన్వాడీల బడిబాట, అక్షరాభ్యాసం కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్** : కానూరు గ్రామంలో జూన్ 13 వ తేదీ శుక్రవారం అంగన్వాడీలు బడిబాట కార్యక్రమాన్ని అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కానూరు గ్రామంలో 10 మంది పిల్లల ఇంటికి వెళ్లి వారిని అంగన్వాడీలో చేర్చమని వారి తల్లిదండ్రులను కోరారు. అనంతరం వారికి పిపి 1, పిపి 2, పుస్తకాల గురించి చెప్పారు. వేసవి సెలవుల్లో కిషోర బాలికల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని వేసవి సెలవులు ముగిసినందున పెరవలి సిడిపిఓ ఆశా రోహిణి ఆదేశాల మేరకు ఇప్పుడు అక్షరాభ్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేసామని అంగన్వాడి టీచర్ జయలక్ష్మీనారాయణ మేజర్ న్యూస్ కు తెలియజేశారు. తదుపరి స్థానిక అంగన్వాడీ కేంద్రంలో కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు అంగన్వాడి సూపర్వైజర్ సరోజినీ చేతుల మీదుగా అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సరోజినీ కానూరు సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు, కూటమి నాయకులు తదితరులతో పాటు గ్రామంలోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

**కోకో రైతులు నుంచి ప్రతి గింజ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం**

**-వినతుల స్వీకరణ కోసం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్**

**-కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : వాస్తవ రైతుల నుంచే కోకో గింజల సేకరణ కోసం తహసిల్దార్, ఉద్యానవన అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా కోకో రైతుల నుంచి వినతులు స్వీకరించడం కోసం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాలో కోకో పండించే రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కోకో రైతులకు లావాదేవీలు నిర్వహించే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా, సమస్య ఉన్నా వాటిని పరిష్కరించే దిశలో కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ సోమవారం నుంచి అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పని దినాలలో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు వినతులు స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. ఫిర్యాదుల స్వీకరణ నమోదు కోసం ఆఫీసు పని వేళల్లో అందుబాటులో కంట్రోల్ రూమ్ 7995367797 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఆధ్వర్యంలో పర్యవేక్షణా చేయనున్నట్లు తెలిపారు. వాస్తవ సాగు దారుల నుంచి కోకో దిగుబడులను ఈ నెలాఖరు లోపు పూర్తిగా సేకరించనున్నట్లు తెలిపారు. కిలో రూ.500 చొప్పున రైతుకు ధర చెల్లిస్తే, ప్రభుత్వం రూ.50 చొప్పున కంపెనీలకు రీయింబర్స్మెంట్ చేస్తుందని పేర్కొన్నారు. మిగిలిన సరుకును ఈ 30వ తేదీలోగా సేకరించాలని అధికారులకి లక్ష్యం నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

## భర్త ఆచూకీ కోసం పడిగాపులు

**కొత్తపేట, మేజర్ న్యూస్** : కనిపించకుండా పోయిన తన భర్త ఆచూకీ సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు జాడలేదని సత్యవరపు రత్నమాధురి వాపోతున్నారు.దీనిపై పోలీసు వారు ఆచూకీ కనుగొనాలని వేడుకున్నారు.వివరాల్లోకెళ్తే కొత్తపేట గ్రామానికి చెందిన సత్యవరపు జమీందారు అనే వ్యక్తి గత ఏడాది బయటికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదంటూ గత అక్టోబర్ నెల 7 వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

# సమాచార శాఖ ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం



– డిడి నాగార్జున

**కాకినాడ, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కాకినాడ రామారావుపేటలోని జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బదిలీపై వెళ్తున్న ఉద్యోగుల సేవలను ఉన్నతాధికారులు, సిబ్బంది కొనియాడారు. డివిజనల్ పీఆర్వోగా పని చేస్తున్న పి.రవి డా.బిఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు, ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న జి.ధర్మరాజు ఏలూరు జిల్లాకు, రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్.పద్మ తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు.కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున, సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు సి.బాబురావు, ఇతర సిబ్బంది హాజరై బదిలీపై వెళ్తున్న ఉద్యోగుల సేవలను ప్రత్యేకంగా అభినందించి..శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డీడీ నాగార్జున మాట్లాడుతూ కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో డివిజినల్ పీఆర్ఓగా పని చేస్తున్న పి.రవి, ఎవీఎస్ జి.ధర్మరాజు, రికార్డు అసిస్టెంట్ సిహెచ్.పద్మ ఇంత కాలం విశేష సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగుల జీవితంలో బదిలీలు సాధారణమని, బదిలీపై వెళ్తున్న నూతన ప్రదేశంలో కూడా అధికారులను, మీడియా ప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. సానుకూల దృక్పథంతో మరింత అంకితభావంతో విధులు నిర్వర్తించి శాఖ ప్రతిష్ఠతను మరింత ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ వీడ్కోలు సభలో సీనియర్ అసిస్టెంట్ బషీర్, పీఆర్ఓ ఎస్.అజయ్ మరియు కార్యాలయ సిబ్బంది ఎన్.సూరయ్య, ఆర్.ఎస్.కుమార్, భారతి, సిహెచ్. నరేష్, ఐ.నాగార్జున, గోపి కృష్ణ, మాధవ కృష్ణ, జె.సతీశ్ బాబు, సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొని, బదిలీపై వెళ్తున్న సహోద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అవినీతిలో బండారు బ్రదర్స్ గిన్నిస్ బుక్ రికార్డులో ఉంటారు


– మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : ప్రపంచ వింతలలో 8వ వింతగా కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బ్రదర్స్ పిరమిడ్‌ను తలపించే విధంగా పెట్టిన ఇసుక కొండలకు కచ్చితంగా పేరు వస్తుందని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. శుక్రవారం రావులపాలెం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ప్రజలపై జరిగిన అక్రమాలకు అన్యాయాలకు మీరు నిన్న విజయోత్సవ ర్యాలీ జరుపుకున్నారా? అని ప్రశ్నించారు. జగన్ ఇచ్చిన అమ్మ ఒడిగాని, చేయూత గాని, కాపు నేస్తం గాని, చంద్రబాబు ఇస్తే మీరు ఏ పండగ అయినా చేసుకోండి పర్వాలేదు ఇవ్వకుండానే ప్రజలను మోసం చేసే విధంగా ఇచ్చేశానని పేర్కొనడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలలో అవినీతిలో రెండవ స్థానంలో ఉన్న బండారు సత్యానందరావు అవినీతి కోసం మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. కొత్తపేట నియోజకవర్గం పరిధిలో బండారు సత్యానంద రావు, బండారు శ్రీనివాస్ కలిసి పెట్టిన అవినీతి పిరమిడ్ ఇసుక కొండలు చూస్తే ఎవరు అవినీతి చేస్తున్నారన్నది ప్రజలకి తెలుస్తుంది అన్నారు. బెల్ట్ షాపుల్లో మీరు వసూలు చేసే బీటాక్స్‌గురించిప్రజలందరూ మాట్లాడు కుంటున్నారని ఎద్దేవా చేశారు.అలాగే చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం గురించి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నారని అన్నారు. అవినీతి చాలా పీక్ స్టేజ్‌లో ఉందంటూ మండిపడ్డారు. మా కోసం మాట్లాడే ముందు మీరు ఏంటో తెలుసుకోవాలని, విలువలకు విశ్వాసనీయతకు చర్ల కుటుంబం పెట్టింది పేరన్నారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో సాక్షాలతో సహా వచ్చి నిరూపించి వాడపల్లి వెంకటేశ్వర స్వామిపై ప్రమాణం చేస్తానని నీకు ప్రమాణం చేసే దమ్ముందా, మట్టి, ఇసుకలో అవినీతికి పాల్పడలేదని మీరు ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుడుపూడి శ్రీనివాసరావు, రావులపాలెం ఉప సర్పంచ్ గొలుగురి మునిరెడ్డి, గొల్లపల్లి దేవిద్రాజు, కర్రీ నాగిరెడ్డి, డిఎస్ సఖినేటి వాకులు రాజు, తదితర నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశం చంద్రబాబు సర్కారుకు చెంపపెట్టు

– జమ్మలమడక నాగమణి



**కాకినాడ, మేజర్ న్యూస్** : కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని, ప్రజాస్వామ్యాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని సుప్రీమ్ కోర్టు ఇచ్చిన ఆదేశం చంద్రబాబు సర్కారుకు చెంపపెట్టు అని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధం లేదని, డిబేట్లను గౌరవప్రదంగా చూడాలని, నవ్వినంత మాత్రాన అరెస్టు చేస్తారా అని చురక వేయడంతో రాష్ట్రంలో నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పినట్లయిందని అన్నారు. ప్రాథమిక హక్కులకు స్వేచ్ఛకు ఈ అరెస్ట్ తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ఆనందదాయకం అని అన్నారు. అమరావతి నిర్మాణం పేరిట కోట్ల అవినీతి నుంచి తన పాలన వైఫల్యాల గురించి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన యెల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారని అన్నారు. అబద్ధాలు మోసాలతో కూడిన పాలన నుంచి మళ్లించడానికి తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని శ్రీనివాసరావుకు ఆపాదించి దాని చుట్టూ తన ఎల్లో గ్యాంగ్ ద్వారా పథకం ప్రకారం విష ప్రచారం చేయించారు అని అన్నారు. దీనిని ఆధారంగా చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారని, ఆస్తులను ధ్వంసం చేశారని, మహిళల నిరసన పేరుతో సాక్షి మీడియా యూనిట్ ఆఫీసుల మీద కార్యాలయాల మీద ఉద్దేశపూర్వకంగా దాడులు చేయించారని, తద్వారా మీడియా స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని కాలరాసారని ఆమె విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను శిరసావహించి తక్షణం కొమ్మినేనిని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# విధ్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి



**రావులపాలెం, మేజర్ న్యూస్** : విధ్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని రావులపాడు లో చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం అంబాజీపేట మండలం కముజువారి లంక గ్రామానికి చెందిన వాసంశెట్టి పల్లంరాజు రావులపాడు నందు మురళీకృష్ణ ఆటో గ్యారేజ్ పేరున లారీ మెకానిక్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. శుక్రవారం ఉదయం తన షెడ్డు వద్ద ఏపీ 05 టిజి 1212 నంబరు గల టిప్పర్ లారీకి రిపేరు చేస్తుండగా అదే సమయంలో లారీ డ్రైవర్ వద్ద కోటేశ్వరరావు లారీ లిఫ్ట్‌ను ఎటువంటి హెచ్చరికలు లేకుండా పైకి లేపడంతో సదరు లిఫ్టు పైన ఉన్న 11 కె.వి. కరెంటు వైర్లకు తగిలి, పనిచేసుకుంటున్న వాసంశెట్టి పల్లంరాజుకు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. దీనితో మృతుని భార్య వాసంశెట్టి పల్లాలమ్మ ఇచ్చిన పిర్యాదుపై రావులపాలెం ఎస్సై ఎన్.రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లోవరాజుకు మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే పరామర్శ

– రూ.10,000 ఆర్థిక సహాయం



**రావులపాలెం, మేజర్ న్యూస్** : రావులపాలెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ఆకుల లోవరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కాలు మూడు చోట్ల విరిగిపోవడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే మూడు ఆపరేషన్లు నిర్వహించబడగా, ఇంకా ఒక శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. అయితే శుక్రవారం మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి లోవరాజు గృహానికి వెళ్లి పరామర్శించారు. వారి యొక్క వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి అనంతరం 10,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి డేవిడ్ రాజు, కర్రీ నాగిరెడ్డి, డి.సుబ్రమణ్యం, సఖినేటి వాకులరాజు, కొవ్వూరు సుధాకర్ రెడ్డి, పెరవలి వెంకటేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకంతో తల్లులు హర్షం

–ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**ఎటపాక, మేజర్ న్యూస్** : అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో తల్లికి వందనం పథకంతో నగదు జమ కావడంతో మండలంలోని తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా నిధులు విడుదల చేయడంతో మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో తల్లులు ఖాతాల్లోకి డబ్బులు జమయ్యాయి. దీంతో తల్లులు కూటమి ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరియు నియోజవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్ కి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశారని ఆనందం వ్యక్తం చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామపంచాయతీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.